


# దోపిడి

బెహరా వెంకట సుబ్బారావు

సిటీబస్ దిగి గబగబా అడుగులు వేసి రైల్వేస్టేషన్‌లో అడుగు పెట్టాడు ఆనందరావు రిజర్వేషన్ కౌంటరు వైపు తిరిగాడు క్యూలో అయిదుగురున్నారు రిజర్వేషన్ బోర్డు వైపు ఆతృతగా చూసాడు పద్మాలుగో తారీఖు మద్రాసు మైలుకెదురుగా ఎర్రటి బల్బు వెలుగుతూ వెక్కిరించింది ఎక్స్‌ప్రెస్ చూసాడు ఎర్రటి బల్బే దర్శనమిచ్చింది పొరపాటుపడ్డానేమోనని మరోసారి జాగ్రత్తగా చూసాడు ఆ రెండు రైళ్ళకి ఆ రోజున బెర్తులు కాళీలు లేవు నిరాశ కృంగదీస్తున్నా ఎందుకైనా మంచిదని రిజర్వేషన్ క్లార్కుని అడిగాడు అతి నమ్రతగా

'పద్నాలుగో తేదిని మెయిలుగ్గానీ ఎక్స్‌ప్రెస్‌గ్గానీ తెనాలికి రెండు బెర్తులు కావాల్సారి'"

ఆ గుమాస్తా చివాల్న తలెత్తి ఆనందరావుని "అదోలా' చూసాడు ఆ చూపుల్లో జాలి!నిస్సహాయత! చికాకు! కోపం! మొహంలో రంగులు మారాయి

"ఎడ్యుకేటిడ్‌వారు చూసుకుంటారనే ఉద్దేశ్యంతో 'పైని బోర్డు వుంచాం సార్! అయినా మీరింకా అడుగుతున్నారంటే ఏమనుకోవాలి?

వాయిద్యం వాయించి, వాత పెట్టి అయింట్‌మెంట్ రాసాడా గుమాస్తా

ఆనందరావు అహం దెబ్బతింది

"అంటే నేను ఎడ్యుకేటిడ్ కాదనా వీడి అభిప్రాయం? ఎంత దెబ్బ కొట్టాడు! అనుకొన్నాడు

నిరాశగా బోర్డు వైపు చూస్తూ వుండిపోయాడు

'ఆనందూ! ఏమిటిలా వచ్చావ్! ఇంటికి వెళ్తున్నావా?' ఎవరో పలకరించడంతో వెనక్కి తిరిగి చూసాడు

సారధి కనిపించాడు ఇద్దరిదీ ఒకే వూరు సారధి అక్కడ రైల్వేలో చిరుద్యోగి కలుపుగోరు మనిషి అందరితోనూ మంచిగా వుంటాడు నవ్వుతూ నవ్విస్తూ వుంటాడు మంచి మాటకారి. ఇద్దరిదీ ఒకే వయసు! హైస్కూలు చదువు పూర్తి చేయలేకపోయాడు ఎవర్నో పట్టుకుని రైల్వేలో చిన్న ఉద్యోగం సంపాదించాడు అతన్ని ఆశగా చూసాడు ఆనందరావు వీడి స్టేషన్లోనే పనిచేస్తున్నాడు నాకు సాయపడగలడా? ఆలోచిస్తూ వుండిపోయాడు

"ఏవిట్రా ఆలోచిస్తున్నావ్?' బుజం మీద చేయివేసి అడిగాడు సారధి

మా అత్తగారు ఎల్లుండి వస్తున్నారు!" అన్నాడు ఆనందరావ్ పకాల్న నవ్వి అడిగాడు సారధి

"ఎల్లుండి వస్తుంటే యిప్పుడే స్టేషన్కి వచ్చావేం? ట్రైన్ టైం తెల్సుకుందుకా? ఫోన్‌లో అడిగినా చెబుతారు కదా!'

"ఆవిడ ఎల్లుండి వచ్చి, మా జానకిని పద్నాలుగో తేదీకి పురుటికి తీసుకెళ్తుంది పద్నాలుగో తేదీకి మన తెనాలికి రెండు బెర్తులు కావాలి!"

సారధి రిజర్వేషన్ బోర్డు చూసి "కాళీలు లేవు!" అన్నాడు

"అసలు విషయం చెప్పాను కదరా! దూర ప్రయాణం! మీ ఒదినకి తొమ్మిదో నెల! ఆ రోజు తప్పితే మరి దగ్గరలో మంచి ముహూర్తాలు లేవుట! ఆమె పురిటికి యిక్కడనే వుండిపోవాల్సి వస్తుంది ఈ మహానగరంలో నేను నానాఅవస్థలూ పడాలి! ప్లీజ్ కం టు మై రెస్క్యూ" ప్రాధేయపడ్డాడు ఆనందరావు

ఆలోచనలో పడ్డాడు సారధి

"ప్లీజ్! 'రెండే రెండు! ఎలాగైనా సరే సంపాదించాలి! ఆశగా మిత్రుని వైపు చూసాడు ఆనందరావ్.

రెండే కదా కావాలి?" అతని ప్రశ్నకి కొంత ధైర్యం వచ్చింది టికెట్సు చేతిలో పడ్డంత సంబరపడ్డాడు. "అవున్రా! ఓన్లీ టూ బెర్త్స్ మెనీ థేంక్స్!" కృతజ్ఞ తలు తెలిపాడు అడ్వాన్సుగా

'సరే! టికెట్స్ పేరూ మరో యిరవయ్యో యియ్యి.

వెంటనే పర్సు ఓపెన్ చేసి డబ్బందించాడు ఆనందరావు ఆనందరావు అందించిన ఆ నోట్లు రెండు భాగాలు చేసి రెండు చేతుల్తోనూ పట్టుకొని అడిగాడు సారధి

'ఇది టికెట్సు చార్జి! ఇది రిజర్వేషన్ ఫీజూ! అవునా?'


"అవునన్నట్టు తలూపాడు ఆనందరావు. గలగలా నవ్వాడు సారధి వాడెందుకు నవ్వుతున్నాడో అర్ధంగాక ఆశ్చర్యంగా చూసాడు ఆనందరావ్..

"మరో యిరవై యిమ్మన్నాను కదా?" అడిగాడు మారు మాట్లాడకుండా మరో యిరవై అందించాడు ఆనందరావ్

"డోన్ట్ వర్రీ! బీ మెర్రీ! హాయిగా తాపీగా హేపీగా యింటికెళ్ళు! రేపుదయం యింటికి వచ్చి టికెట్లు అందిస్తా! ఒదినగార్ని చూసి చాలా రోజులైంది!ఒకే? సారధి సహాయానికి సంబరపడ్డాడు ఆనందరావ్.

తిన్నగా పోయి ఆఫీసు చేరుకున్నాడు లంచవరుకి యిక పధి నిమిషాలుంది తలవంచుకొని ఏదో ఫైలు చూస్తున్న ఆనందరావ్‌కి రామిరెడ్డిగారి గొంతు వినిపించింది. చివాల్న తలెత్తి చూసాడు రెడ్డిగార్ని చూసాక ఆనందరావుకి ఆనందం పెల్లుబికింది రామిరెడ్డి పెద్ద కంట్రాక్టరు. వారి బిల్లు పాసై ఆఫీసరు గారి సంతకంతో అప్పుడే తన దగ్గరకి వచ్చింది. రెడ్డిగారు చిరునవ్వుతో, నమ్రతతో తనకు నమస్కరిస్తూ సమీపిస్తుంటే-

"రండి! కూర్చోండి! మీ మాటే అనుకొంటున్నా! ఆహ్వానించాడు ఆనందరావ్ పక్కనే వున్న కుర్చీలో



ఆశీనులయ్యారు రెడ్డిగారు అప్పటికే ఆఫీసులో చాలామంది బయటికిపోయారు కాఫీ సేవించడానికి

రండి! అలా పోయి కాఫీ తాగివద్దాం! అంటూ లేచాడు ఆనందరావ్ అతనితో నే తన పని కాబట్టి చివాల్న లేచారు రెడ్డిగారు

ఆఫీసు కాంపస్‌లో కాంటీన్ వున్నా మెయిన్‌రోడ్డులో వున్న ఎ స హోటలుకి దారితీసాడు ఆనందరావ్

హోటలు క్రిక్కిరిసి వుంది ఓ మూల రెండు కుర్చీలు ఖాళీగా వుంటే కూర్చున్నారిద్దరూ

హోటలుకి ఆహ్వానించింది ఆనందరావే అయినా బిల్లు పే చేసేది రెడ్డిగారే ఆ విషయం యిద్దరికీ తెలుసు

రెండు గ్లాసుల్తో అయిస్ వాటర్ తెచ్చి ఏం కావాల్సార్? అడిగాడు బేరర్ అతి మర్యాదగా

రెండు జహంగీర్! రెండు దోశ! ఆర్డరిచ్చాడు ఆనందరావ్

స్వీట్‌రెండు రూపాయలు! దోశ మూడ్రూపాయల్సార్ సవరించిన రేట్లను గుర్తుకి తెచ్చాడు బేరర్

అవును తెల్సయ్యా! విసుక్కొన్నాడు రామిరెడ్డి

ఈ హోటలువాళ్ళు ప్రజల్ని దోచుకు తింటున్నారు కదండి! బేరర్ దూరంగా వెళ్ళాక కామెంట్ చేసాడు ఆనందరావ్ మందహాసం చేసాడు బిల్లు పే చేయాల్సిన రెడ్డిగారు నిర్లక్ష్యంగా

ఫలహారం సేవిస్తూ శుభవార్త రెడ్డిగారి చెవిని వేసాడు ఆనందరావ్

మీ బిల్లు పాస్ చేయించడానికి పది చెరువుల నీళ్ళు తాగాల్సి వచ్చిందంటే నమ్మండి! ప్రయార్టీ ప్రకారం అయితే మరో పది రోజులు పడుతుంది మీకు సొమ్ము చాలా అవసరం అన్నారని

చాలా థాంక్సండి! సంబరపడ్తూ అడిగారు రెడ్డిగారు మరో అయిటమ్ ఏదైనా తీసుకొంటారా? మొహమాటపడ్డాడు ఆనందరావ్ కూల్‌డ్రింక్ తాగుతూంటే సిగరెట్ పాకెట్ అందించాడు రెడ్డిగారు పాకెట్‌విప్పి చూసాడు ఆనందరావ్ వందరూపాయల నోట్లు చిన్న చిన్న మడతలు పెట్టి వున్నాయ్ అయిదుంటాయని అంచనా వేసుకొన్నాడు దానిలో ఒకే ఒక సిగరెట్‌ని బయటికి తీసి పాకెట్ మూసి జేబులో పెట్టుకొన్నాడు హోటలు నించి యిద్దరూ బయటపడ్డారు

సాయంత్రం అయిదు గంటలకే యిల్లు చేరుకున్నాడు ఆనందరావ్ గుమ్మంలో అడుగుపెడ్తూనే అన్నాడు భార్యతో తొందరగా రెడీ కావాలి! ఏ షోకి వెళ్దాం? పావు గంటలో బయలుదేరాలి!

భర్త ఎనిమిది వందలుపోసి పట్టు చీర కొని తెచ్చినప్పుడైనా అంత ఆనందం పొందలేదు జానకి

అయిదు నిమిషాలు చాలు! అంటూ బాత్‌రూంలోకి పోయింది జానకి అరగంటైనా తిరిగి రాలేదు వాచీ చూస్తూ ఆలోచిస్తున్నాడు ఆనందరావ్

దోపిడి సినిమా చాలా బావుందిటండి! తప్పకుండా చూడాలి! మరో పది రోజుల్లో మొట్ట మొదటి కాన్పుకి పుట్టింటికి పోబోతూన్న అర్ధాంగి అభ్యర్ధనని కాదనలేకపోయాడు ఆనందరావ్ సెక్స్ ఎక్స్‌ర్సన్నా స్టంట్ సినిమాలన్నా పడి చస్తుంది జానకి అవి తనకు నచ్చవు అయినా ఆమె ఆనందం కోసం అతనికి వెళ్ళక తప్పదు దోపిడి సినిమా భారీ తారాగణంతో అపరిమితమైన ఖర్చుతో కోట్లకి కోట్లు పోసి విదేశాల్లో కూడా చిత్రీకరించారుట! చూడాలని ఆమె ముచ్చట! తీర్చక తప్పదు!

తలుపు తాళం వేసుకొని గుమ్మం దిగే సరికి పావుతక్కువ ఆరైంది ఆరు గంటలకి పిక్చరు బిగిన్ అవుతుంది అదృష్టవశాత్తూ ఎదురుగా ఖాళీ రిక్షా కన్పించింది దగ్గరకెళ్ళి రామాటాకీస్ అన్నాడు ఆనందరావ్

నాలుగురూపాయలు? అన్నాడు రిక్షాడ్రైవరు అదిరిపడ్డాడు ఆనందరావ్ నాలుగు రూపాయలా? ఆశ్చర్యపోయాడు

అర మైలు దూరం కూడా వుండదు! రెండు రూపాయలిస్తా! అన్నాడు

అరమైలుంటాదో ఆరు మైళ్ళుంటాదో నాకు తెల్దేటి బాబూ! అంతా ఎక్కుడి! ఇదేంమిషను గాదు! కష్టపడి లాగాల! మూడివ్వండి! రూపాయి తగ్గాడు

మామూలుగా అయితే రూపాయిన్నరకే వస్తారు ఆ టైము అలాంటిది! సినిమా టైము! పైగా భర్తతో జానకి గుస గుసలాడ్తోంది సినిమా బిగిన్ అయిపోతుందని తొందర చేస్తూ మారు మాటాడకుండా రివ్వున రిక్షా ఎక్కి కూర్చున్నారిద్దరూ జనాన్ని తప్పించుకొంటూ రిక్షా పోతోంది

సినిమా ఎలా వుందోయ్? రిక్షాడ్రైవర్ని అడిగాడు ఆనందరావ్ కాలక్షేపం కోసం

దోపిడి సినిమాలో సూసేదేటి బాబూ! ఎక్కడ బడితే అక్కడేవుంది ఆఫీసుల్లో- ఆఫీసర్లలో వుంది! ఇళ్ళలోనూ నడి రోడ్డు మీదా వుంది రైళ్ళలో బస్సుల్లో యాత్రా స్థలాల్లో దేవుడి గుడుల్లో కూడా వుంది పూజార్లు యాత్రీకుల్ని మభ్యపెట్టి అదనీ యిదనీ చెప్పి దోసేసు కొంటారు ఆ దేవుడి నిలువుదోపిడీ యిచ్చుకొంటామని మొక్కుకొంటారు కొంత మంది మీరు సూడబోయే సినిమా ఎలావున్నా హాలోళ్ళు టికెట్ల దరల్ని రెండేసి మూడేసి రెట్లు పెంచేసి మిమ్మల్ని దోసేసు కొంటున్నారు. అయినా టిక్కెట్లు దొరకటం లేదు అది ఆసరాగా తీసుకొని బ్లాకు మార్కెటోళ్ళు మరి దోచేసుకొంటున్నారు పెద్దైనా సిన్నైనా ఎప్పుడో ఒకప్పుడు దోపిడికి గురి కాక తప్పదు బాబూ!

దొరికితే దోపిడి సెయాలనే సూత్తూ వుంటారు దారికాస డబ్బుని నగల్ని ఎత్తుకు పోడమే దోపిడి కాదు బాబూ! ఇయ్యన్ని దోపిడీకో ఈళ్ళందరూ దోపిడి గాళ్ళే! దారికాచి నగల్ని నగదుని పట్టుకొని పోయె దొంగలని పెబుత్వం శిక్షిస్తాది! మరీళ్ళకి శిక్ష ఎవరేస్తారు బాబూ? పట్టుకోడం పెద్ద కట్టంగాదు! అయినా ఎవరూ పట్టుకోరు! పట్టించుకోరు!పెపంచం అంతా దోపిడీ మయం బాబూ! ఇదిలా సాగిపోవాల్సిందే!

వాడి సుదీర్ఘ వ్యాఖ్యానానికి తల తిరిగి పోయింది ఆనందరావుకి హాలు గేటు ముందు ఆగింది రిక్షా జనం పల్చగా వున్నారు రిక్షాదిగి రిక్షావానికి అయిదు రూపాయలు నోటు అందించాడు జనం వైపు చూస్తూ ఆనందరావ్ వాడు రూపాయిన్నర తిరిగి యిస్తూ

అర్ధ రూపాయి తక్కువగా వుంది బాబూ! అన్నాడు

ఆనందరావు దృష్టంతా బుకింగాఫీస్ మీద వుంది అర్ధ రూపాయి కోసం అంతగా పట్టించుకోలేదు గబగబా బుకింగ్ ఆఫీసు వద్దకి వెళ్ళాడు హౌస్‌ఫుల్ బోర్డు వెక్కిరిస్తూ కన్పించింది నిరాశతో రిక్షావద్దకి తిరిగి వచ్చాడు జానకి రిక్షాలోనే వుంది ముగ్గురు వ్యక్తులు రిక్షా దగ్గరకి వచ్చారు వాళ్ళ చేతుల్లో టికెట్లున్నాయి పెళపెళ్ళాడుతున్నాయి

అయిదురూపాయిలు - పది రూపాయిలు!-

## "దోపిడి"

అ(రూపాయలు పన్నెం(డ్రూపాయిలు! కావాలా సార్? టికెట్లు చూపిస్తూ ఊరిస్తూ ఆనందరావుని అడుగుతున్నారు రెట్టింపు ఖరీదే! విసుక్కొన్నాడు ఆనందరావు బ్లాకులో కొని వెళ్ళడానికి ఆనందరావు ఘనసంగీకరించలేదు సినిమా చూపించకుండా జానకిని యింటికి తీసుకెళ్ళడమూ యిష్టం లేదు! ఆలోచనలో పడ్డాడు మతి పోయిన జానకి రిక్షాదిగలేదు

ఎందుకు బాబూ బ్లాకులో కొనడం! రెండో హాలు క్రిష్ణాలో మరోగంటకి గాని బిగిన్ సెయ్యరు! అదో పెద్ద గొడౌను! అక్కడ టికెట్లు చాలా యీజీగా దొరుకుతాయి! సలహా యిచ్చాడు రిక్షావాడు

అవునండి! ఆ హాలుకి పోదాం! అంది జానకి

బండెక్కండి బాబూ! ఆలోసిస్తూ ఆలీసం చేస్తే అక్కడ కూడా హౌస్‌ఫుల్లైపోతాది! వెంటనే బేరం దొరికి నందుకు సంతసిస్తూ తొందర చేసాడు రిక్షావాడు వెంటనే రిక్షాలో అర్ధాంగి ప్రక్కనే చతికిల బడ్డాడు ఆనందరావ్ రిక్షా కదిలింది రిక్షా వాడు మూటలు మొదలు పెట్టాడు

ఈ హాలు బాల్కనీ పాతరేటు మూడున్నర హాలుకి రంగులు పులిమి అ(రూపాయలు చేసారు దాన్ని బ్లాకులో పన్నెండు రూపాయలకమ్ము తున్నారు దాన్ని తవఁరు కొండాన్కి సిద్దపడ్డారు ఇది దోపిడి కాదేటి బాబూ?

తొందరగా పోనీ వయ్యా! అక్కడ కూడా అయిపోతాయి! విసుక్కొంది జానకి

అయిదు నిమిషాల్లో అక్కడ దింతేతానమ్మ గోరూ! టికెట్లు దొరకవన్న భయ్యం మీకక్కర్లేదు ఈ మధ్యనే హాలు బాగు చేయించారు అక్కడ చిటింగ్ కూడా సానా బావుంటాది!

అతని యింగ్లీషు మాట చిటింగ్ ఆనందరావుకి నవ్వొచ్చింది


చిటింగ్ కాదయ్యా? సిటింగ్! సరి చేసాడు


హాలు చేరుకొంది రిక్షా జనం క్రిక్కిరిసి వున్నారు పెద్ద టికెట్ల క్యూ తిరుపతి క్యూలా మలుపులు తిరిగి వుంది ఆ క్యూ చూసాక ఆనందరావులో నిరాశా నిస్పృహలు చోటు చేసుకొన్నాయి

అమ్మగార్ని బుకింగ్ దగ్గరకి పంపించండి బాబూ! ఈజీగా దొరుకుతాయి! ఫ్లంటు ఎచ్చరు కాబట్టి లేడీసెక్కువగా వుండరు! సలహా యిచ్చాడు రిక్షావాలా

వాడి సలహా యిద్దరికి నచ్చింది రిక్షా దిగారిద్దరూ భార్య చేతికి యిరవై రూపాయిలు కాగితం యిచ్చి పంపాడు తర్వాత రిక్షావాని చేతిలో రెండు రూపాయలు నోటు పెట్టాడు వాడు తీసుకోలేదు తిరిగి అందిస్తూ

ఏటి బాబూ! తవరేఁ సూసారుకదా! ఎంత స్పీడుగా వచ్చానో! దారిలో ఎంతజనం! సినిమా ట్రాఫిక్కుని తప్పించుకొని రావడం అంటే





ఇటీవల విజయవాడలో జరిగిన సన్మాన సభలో ఆంధ్రప్రదేశ్ పేపరు అండ్ అడ్వర్టయిజింగ్ ఏజన్సీస్ సమాఖ్య తరపున శ్రీ కడియాల వెంకటేశ్వరరావు ద్వారా సమాఖ్య అధ్యక్షులు శ్రీ నిమ్మగడ్డ రామప్రసాద్ ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ కానూరి జగదీష్‌కు మెమెంటో అంద చేస్తున్న ఈ దృశ్యం

మాటలా! మరో రూపాయిప్పించండి!'' దబాయించాడు. వాడి నోటికి దడిసి మరో రెండు రూపాయల నోటుని బయటకి తీసాడు ఆనందరావు. ,రెండ్రూపాయలు కాగితం వాడి చేతిలో పడితే రూపాయి లేదంటాడు మార్చాలి! ఎలా?'

వాడు రూపాయి నోటు అందిస్తూ, ఆ రెండు రూపాయల కాగితాన్ని తీసుకోవడంతో ఆ ప్రాబ్లం సాల్వయింది.

"కష్టం తెల్సిన బాబులు! అయినా మేం అడక్కుండా యివ్వరు! ఎళ్ళండి బాబూ! అమ్మగారొక్కరూ ఎల్లారు! మీకోసం సూత్తూ వుంటారు! సినీమా సూసి రండి!'' దీవించి పంపాడు రిక్షావాలా

అంతలో పెద్ద క్లాసుల క్యూలు రెండూ మంచులా కరిగి విడిపోయాయి అంటే టికెట్లు అయిపోయాయన్నమాట ఆనందరావు హృదయం కూడా అయిసు కరిగి నీరైపోయింది. శ్రీమతి కోరిక నెరవేరలేదు! ఇరవై రూపాయల నోటుని ఆడించుకుంటూ విసవిసలాడుతూ తిరిగి వచ్చింది జానకి.

బ్లాకు మార్కెటీర్లు విజృంభించారు. రేటు పెంచేసారు. మైకులో అనౌన్సు చేసినట్టు అరుస్తున్నారు దండోరా వేసినట్టు కేకేస్తున్నారు కొంత మంది వారిని చుట్టు ముట్టి అడిగిన రేటు చెల్లించి హాయిగా ఈల వేసుకుంటూ హాల్లోకి పోతున్నారు. వారిని గమనిస్తూ నిలబడ్డాడు ఆనందరావ్. రిక్షా ఎక్కి కూర్చుని- 'ఇంటికి పోదాం!' అంది జానకి నిస్పృహతో ఆనందరావు విన్పించుకోలేదు. ఆ గుంపు వైపే చూస్తున్నాడు

"బాబూ!'' పిల్చాడు రిక్షావాడు

'ఆఁ' అన్నాడు అన్యమనస్కంగా ఆనందరావ్

"తవఁర్ని సూసి టికెట్టు ధర మరీ పెంచేస్తారి దోపిడిగాళ్ళు! నేనెళ్ళి బేరం సేసి తెస్తా! దబ్బియ్యండి!'' వారి మీద జాలి కలిగి అడిగాడు రిక్షావాలా.

వాడు అన్నది నిజమేఁ అనిపించింది ఆనందరావుకి ఇరవై రూపాయలు నోటిచ్చి "పై క్లాసు ఏదో ఒకటి తీసుకురా!'' అన్నాడు. ఆ నోటుతో జనంలో కల్సిపోయాడు రిక్షావాడు.

"ఏమండి! ఇరవై రూపాయలిచ్చి పంపారుకదా! వాడెవడో మనకి తెలీదు! వాడు తిరిగి రాకపోతే!'' అనుమానాన్ని వ్యక్తం చేసింది జానకి. అర్ధాంగి అమాయకత్వానికి ఆనందరావుకి నవ్వొచ్చింది.

"ఈ రిక్షా వాడిదే కదా! తప్పకుండా తిరిగి వస్తాడు!'' అన్నాడు

"వాడిదే కదూ! అనవసరంగా కంగారుపడ్డాను!'' అనుకొంది.

పది నిమిషాలు పోయాక టికెట్లతో తిరిగి వచ్చాడు రిక్షావాలా జానకి ప్రాణం తిరిగి వచ్చింది అర్ధాంగి కోరిక తీరినందుకు ఆనందించాడు ఆనందరావ్

"బయట రేటుకి ఒక్క రూపాయి తగ్గిందయ్యగారూ!'' అంటూ టికెట్లు మిగతా సొమ్ము తిరిగి యిచ్చాడు రిక్షావాడు.

"వాడికో రూపాయివ్వండి! మన కోసం కష్టపడ్డాడు!'' సిఫార్సు చేసింది జానకి. గబగబా హాలు వైపు నడిచారిద్దరూ లోపల గేటు దగ్గర చాలా జనం గుమిగూడారు. అక్కడ క్యూ లేదు లోనికి పోవాలనే ఆతృత అందరిలోనూ కన్పిస్తోంది లోపల న్యూస్ రీలు వేస్తున్నారు.

టికెట్లుని గేట్‌మాన్ కందించి లోనికి అడుగు వేయబోయాడు ఆనందరావ్

"సార్!'' పిల్చాడు గేట్‌మాన్ చికాగ్గా వెనక్కి తిరిగి చూసాడు ఆనందరావ్

"ఈ క్లాస్ కాదా?'' అడిగాడు తొందరలో చిన్న క్లాసులోకి పోతున్నాం కాబోలు అనుకున్నాడు.

"ఇవి మాటినీ షోకి అమ్మిన టిక్కెట్లు సార్! చూడండి మాటినీ షో అని స్టాంపు వేసి వుంది! బ్లాకులో కొని వుంటారు! దగా పడ్డారు!'' అంటూ టికెట్లుని తిరిగి ఆనందరావ్ చేతిలో పడేసాడు గేట్‌మాన్. ఆనందరావు నెత్తి మీద పిడుగు పడ్డట్టయింది. జానకి ఏడుపు మొహం పెట్టింది. టికెట్లు మీద వేసి వున్న స్టాంపుని కంగారులో గుర్తించలేకపోయినందుకు విచారించాడు. అర్ధాంగిని గేటు దగ్గరే వుంచి బయటకు నడిచాడు గబగబా. రిక్షావాడి కోసం చూసాడు. కనిపించలేదు. బ్లాకులో టికెట్లు అమ్ముతున్నారింకా ఇదివరకుకన్నా మరో రెండు రూపాయలు రేటు పెరిగింది. ఒకడి దగ్గర రెండు కొని "ఈ షోకేనా?'' అనుమానంగా అడిగాడు.

"లోపలికి వెళ్ళి, తిరిగి వచ్చి డబ్బియండ్సార్! అనుమానంగా వుంటే!'' తన నిజాయితీని శంకించినందుకు హామీ యిచ్చాడు బ్లాకు మార్కెటీర్ ఈసారి జాగ్రత్తపడ్డాడు ఆనందరావ్. డబ్బియకుండా టికెట్లు తీసుకొని హాల్లోకి వెళ్లాడు. భార్యాభర్తలిద్దరూ సుఖాశీనులయ్యారు. అదృష్టవశాత్తు ఫాన్ క్రిందనే సీట్లు లభించాయి రెండు నిమిషాలు గడిచాయి లేచి హాలు బయటకు వెళ్ళబోయాడు ఆనందరావ్ వాడికి డబ్బు చెల్లించడానికి అప్పటికే వాడు లోపల గేటు దగ్గర కాసాడు డబ్బు కోసం

"ఫాన్ కింద సీట్లే దొరికాయా సార్!'' అంటూ చేయి జాపుతూ పలకరించాడు

"ఆఁ మంచి సీట్లే దొరికాయి!'' అంటూ ఇరవై రూపాయలు అందించాడు ఒక్కొక్కటి పది రూపాయలు చొప్పున (అసలు ఖరీదు అయిదు రూపాయలే) వాడు అందుకోలేదు

"మరో రెండు రూపాయలివ్వండ్సార్!'' అన్నాడు దబాయింపుగా.

"అన్యాయం! పది రూపాయలే కదా అన్నావ్!'' బావురుమన్నాడు ఆనందరావ్

"ఒక్కోటి పన్నెండు రూపాయలకమ్మేం సార్! తవఁరు ఫామ్లీతో వచ్చారని రూపాయి తగ్గించా!'' జాలి చూపాడు అతను. విధి లేక మరో రెండు సమర్పించుకొన్నాడు

గవర్నమెంటు రేట్లే రోజు రోజుకీ మారుతు వుంటే, యివి నిమిష నిమిషానికీ మార్తాయి సార్! మరో అర గంట పోతే టికెట్లు మిగిలితే అసలు రేటుకే యిచ్చేస్తాం! ఇంకా టైము దాటిపోతే తగ్గింపు ధర! అయినా యిదంతా మా జేబులో పడ్తాదేటండి! దీనిలో ఎన్నో వాటాలు! మొన్నేటి జరిగిందో తెల్సిందాండి. '''

డబ్బు యిచ్చుకొని, సుత్తి దెబ్బలు తినలేక హాల్లోకి నడిచాడు ఆనందరావ్ 'దోపిడి' సినిమా చూడ్డానికి. □